
## BEST PRACTICES

### Semester  material for the students.

As this the rural college most of the students are from village background. The head of the department has prepared notes for all the semesters of students. This is a descriptive material which covers all the chapters systematically. We uploaded the material in Khaizala App of Telanagana CCE. Also the material is scanned and made it shared to the students through whatsapp groups of students.

### SEMESTER- VI




### Semester- IV

తెలంగాణ రాష్ట్ర పాలనా చరిత్ర. PUBLIC ADMINISTRATION
Sem IV

1 తెలంగాణాను పాలించిన తొలి రాజవంశం శాతవాహనులు. తరువాత శాతవాహనుల పాలనను అంతంచేసి కృష్ణా, గోదావరి ప్రాంతములో క్రీ.శ 250 వ సంవత్సరములో ఇక్ష్వాకులు స్వతంత్ర రాజ్యమును స్థాపించారు. తరువాత వాకాటకులు, విష్ణుకుండినులు, బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, వేములవాడ చాళుక్యులు, ముదిగొండ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి నాయకరాజులు, రేచర్ల పద్మనాయకులు, బహమనీరాజులు, కుతుబ్‌షాహీలు మొదలగువారు పాలించారు.

1687లో కుతుబ్‌షాహీ వంశం అంతరించిన తరువాత మొఘలులు గోల్కొండ కోటతో పాటు, బీజాపూర్ రాజ్యమును వశపరచుకున్నారు. మొఘలుల పాలన క్రీ.శ 1687 నుండి 1724 వరకు 37 సంవత్సరములు తెలంగాణలో సాగినది. ఔరంగజేబు మరణానంతరం క్రీ.శ 1708 - 1712 మధ్య ఢిల్లీని పాలించిన చక్రవర్తులు అసమర్థులు అయినందువలన దక్కనులో అనేక తిరుగుబాట్లు జరిగాయి. మొఘలుల కొలువులో తురానీ వర్గమునకు చెందిన నిజాం ఉల్ ముల్క్ 1724 లో అసఫ్‌జాహీ వంశ పాలనను స్థాపించెను. ఈ వంశస్థులు 1769లో హైదరాబాదును రాజధానిగా చేసుకున్నారు. 1799లో బ్రిటిష్ వారితో సైన్యసహకార ఒప్పందముపై సంతకాలు చేశారు. 1947 లో భారతదేశమునకు స్వాతంత్ర్యం వచ్చినాటికి హైదరాబాద్‌ను నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలించెడివారు. ఈయన హైదరాబాద్ సంస్థానమును ఇండియన్ యూనియన్‌లో చేర్చుటకు నిరాకరించి స్వతంత్రముగా ఉంచడానికి ప్రయత్నించెను. దీనితో 1948 సెప్టెంబర్ 13న జె.ఎన్. చౌదరి నాయకత్వములో పోలీస్ చర్య ప్రారంభమైనది. నిజాం సెప్టెంబర్ 17 న లొంగిపోయెను. 1950 జనవరి 26న హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో కలిసిపోయినది. నిజాం రాజప్రముఖ్ గా మారెను.

నిజాం కాలంనాటి హైదరాబాద్ సంస్థానం ఉన్నది ఉన్నట్లుగా హైదరాబాద్ రాష్ట్రముగా అవతరించినది. 1950 జనవరి 26న హైదరాబాదు ముఖ్యమంత్రిగా M.K. వెల్లోడి నియమించబడెను. 1952 ఫిబ్రవరిలో హైదరాబాద్ రాష్ట్రములో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. బూర్గుల రామకృష్ణారావు మొదటి ముఖ్యమంత్రి.

1953లో భాషాప్రయుక్త రాష్ట్రముల ఏర్పాటు సందర్భముగా ఆంధ్రరాష్ట్రం అక్టోబర్ 1, 1953లో ఏర్పడినది. దీని రాజధాని కర్నూలు. పొట్టి శ్రీరాములు 53 రోజుల నిరాహారదీక్ష ఫలితముగా ఇది ఏర్పడినది. 1953 లో రాష్ట్రముల పునర్విభజన సంఘము ఫజల్అలీ అధ్యక్షతన ఏర్పడినది. తెలుగు మాట్లాడే ప్రాంతమైన తెలంగాణ రాష్ట్రమును అట్లాగే ఉంచాలని, దానిపేరు హైదరాబాదు రాష్ట్రముగా ఉంచాలని సూచించినది. విశాలాంధ్ర నిర్ణయమును కేవలం హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ మాత్రమే తీసుకోవాలని ఫజల్అలీ కమీషన్ సూచించినది.

Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.

2 హైదరాబాద్ శాసనసభలో ఎక్కువమంది విశాలాంధ్రను కోరుకొనిరి. అయితే K.V. రంగారెడ్డి, మర్రిచెన్నారెడ్డి విశాలాంధ్రకు అనుకూలముగా లేరు. చివరకు ఫిబ్రవరి 20, 1956లో పెద్దమనుషుల ఒప్పందం జరిగి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములు కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముగా నవంబర్ 1, 1956న ఏర్పాటు జరిగినది. అయితే ఆంధ్ర, తెలంగాణ ప్రాంతనాయకుల మధ్య జరిగిన పెద్దమనుషుల ఒప్పందములోని అనేక అంశాలు అమలుకు నోచుకోలేదు.

1963లో పెద్దమనుషుల ఒప్పందమును అమలుచేయమని మర్రిచెన్నారెడ్డి ఉద్యమమును ప్రారంభించెను. 1969లో తెలంగాణ ప్రజాసమితి పార్టీ ఏర్పడినది. ఆ సందర్భములో ఇందిరాగాంధీ 8 సూత్రముల పథకమును ప్రకటించెను. దానిని తెలంగాణ నాయకులు తిరస్కరించారు. 1971 నాటికి అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ

**Semester- II**

SEM2 PUBLICA...

1 తులనాత్మక పాలన    IInd Semester

ఉడ్రో విల్సన్ తన ప్రఖ్యాతిగాంచిన పాలనా అధ్యయనం అను గ్రంథములో పాలనా అధ్యయనములో తులనాత్మక పద్ధతులను అనుసరించవలసినదిగా నొక్కిచెప్పెను. ఇందుకోసం విస్తృత సమాచారమును సేకరించవలెనని చెప్పెను. ఏ వ్యవస్థ గుణదోషములు గాని, ప్రత్యేక అంశములు గాని ఇతర వ్యవస్థలతో పోల్చిచూడనిదే తెలుసుకోలేమని చెప్పెను. ఇందుకోసం తులనాత్మక పాలనా సిద్ధాంతమును అభివృద్ధి చేయాలని చెప్పెను.

తులనాత్మక పాలన – నిర్వచనం.

1 విభిన్న సంస్కృతులను, విభిన్న దేశాలను అనుభవపూర్వకముగా, సార్వజనీనముగా, పరిసరపరముగా అధ్యయనం చేయుటను తులనాత్మక పాలన అందురు.
2 విభిన్న సమాజములను క్రమపద్ధతిలో పరిశీలించి వాటిలోని సారూప్యతను, భిన్నత్వమును వివరించుటను తులనాత్మకపాలన అందురు.

తులనాత్మక పాలన ఆవిర్భావమునకు కారణాలు.

1 రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్వాతంత్ర్యం పొందిన తృతీయ ప్రపంచ దేశాల సమస్యలు
2 అభివృద్ధి చెందిన దేశాల నమూనాలు అభివృద్ధిచెందుతున్న దేశములకు సరిపోవేదు.
3 అభివృద్ధి చెందుతున్న దేశములలో ప్రజల సంక్షేమమునకు అనుగుణముగా వ్యవస్థలను మార్పుచేయవలసిన అవసరం.

తులనాత్మక పాలన పరిణామం.

1947లో రాబర్ట్ డాల్ అను పాలనాశాస్త్రజ్ఞుడు తులనాత్మక పాలనకు సంబంధించి మరిన్ని పరిశోధనలు జరగవలసిన అవసరమును పునరుద్ఘాటించెను. 1952లో American public administration cleaning house ఆధ్వర్యములో ప్రిన్స్టన్ యూనివర్సిటీలో తులనాత్మక పాలనకు సంబంధించి మొట్టమొదటి సమావేశం జరిగినది. 1963లో తులనాత్మక పాలనా సంఘం అమెరికాలో ఏర్పడినది. ఫోర్డ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయములో తులనాత్మక పాలనా సంఘం తులనాత్మక పాలనపై మరిన్ని పరిశోధనలు చేసినది. 1965–70 మధ్యకాలంలో తులనాత్మక పాలన మరింత అభివృద్ధి సాధించినది. ఎన్నో గ్రంథములను కూడా ప్రచురించుట జరిగినది.

Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.

తులనాత్మక పాలన – లక్ష్యములు – ఎఫ్. డబ్ల్యు. రిగ్స్

1 ఒకే ప్రత్యేక వ్యవస్థ లేదా వ్యవస్థల సమూహం యొక్క ప్రత్యేక లక్షణములను తెలుసుకోవడం
2 ఉద్యోగస్వామ్య ప్రవర్తన విభిన్న దేశములలో, విభిన్న సంస్కృతులలో వేరు వేరు విధముగా ఉండుటకు గల కారణములను వివరించడం.
3 వివిధ పరిసరములలో కొన్ని పాలనావ్యవస్థలు విజయం సాధించుటకు, మరికొన్ని వైఫల్యం చెందడానికి గల కారణములను పరిశీలించడం.
1 పాలనా సంస్కరణల గూర్చి సరిగా అర్థం చేసుకోవడం

తులనాత్మక పాలన – ఉపయోగాలు.

ప్రభుత్వ పాలనా అధ్యయనమును శాస్త్రీయ దృక్పథములో రూపొందించవచ్చు.
- ప్రపంచవ్యాప్తముగా ఆమోదయోగ్యమైన కొన్ని సాధారణ సూత్రములను రూపొందించవచ్చు
ఒక సమాజములో జరిగిన పొరపాట్లు, చేసిన తప్పులు ఇంకొక సమాజములో [illegible] కాకుండా విధానమును రూపొందించుకోవచ్చు
విశ్వవ్యాప్తముగా అనుసరించదగిన పాలనా సూత్రములను రూపొందించవచ్చు.
5 ప్రభుత్వపాలనా శాస్త్రమును మరింత అభివృద్ధి చేయవచ్చు.

SHAIK PEER ...
MA (Public Adm..., M.Sc (Maths)
Asst. Professor

మొదటి సెమిస్టర్

## Important Questions



1 ప్రభుత్వ పాలనా శాస్త్ర అర్థం, ప్రాముఖ్యం
2 ప్రభుత్వ పాలనా శాస్త్రం. ఇతర సాంఘిక శాస్త్రములకు గల సంబంధం
3 శాస్త్రీయ నిర్వహణా సిద్ధాంతం - ఎఫ్. డబ్ల్యు. టేలర్
4 ఉద్యోగస్వామ్య సిద్ధాంతం - మాక్స్ వెబర్
5 మానవ సంబంధముల సిద్ధాంతం - ఎల్టన్ మేయో.
6 ప్రవర్తనా వాద లేదా నిర్ణయాత్మక సిద్ధాంతం - హెర్బర్ట్ సైమన్
7 అవసరముల క్రమానుగతశ్రేణి సిద్ధాంతం - అబ్రహాం మాస్లో
8 పాలనా ఆవరణ దృక్పథం - ఎఫ్. డబ్ల్యు. రిగ్స్
9 సామాజిక న్యాయ సిద్ధాంతం - డా|| బి. ఆర్. అంబేద్కర్.

Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.

## ప్రభుత్వ పాలన స్వభావం, పరిధి



అర్థం: ప్రభుత్వ పాలనను ఆంగ్లములో Public administration అంటారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అను పదము Public మరియు administration అను రెండు పదాల కలయిక. Public అనగా బహిరంగమైన లేదా ప్రజల లేదా ప్రభుత్వము అను అర్థములతో చెప్పవచ్చు. ఈ యొక్క ఇక్కడ Public అనగా ప్రభుత్వము అను అర్థములో వ్యవహరించుట జరుగుతున్నది. పాలనను ఆంగ్లములో administration అంటారు. ఈ పదము AD - ministrate అను రెండు లాటిన్ పదాల కలయికవలన ఏర్పడినది. లాటిన్ భాషలో Administrate అనగా సేవచేయుట లేదా వ్యవహారములను నిర్వహించుట అని అర్థం.

ప్రభుత్వ పాలన - నిర్వచనము:

1. ప్రభుత్వ శాసనములను లేదా విధానములను సవివరముగా, క్రమబద్ధముగా అమలుచేయుటయే ప్రభుత్వపాలన - ఉడ్రోవిల్సన్.
2. స్థూలదృష్టితో చూసినట్లు ప్రభుత్వాంగములైన శాసన, కార్యనిర్వాహక, న్యాయ శాఖలతో జరుగు కార్యకలాపాలు అన్నియు ప్రభుత్వపాలన క్రిందకు వస్తాయి. సూక్ష్మదృష్టితో

**Semester- III**

## 3 వ సెమిస్టర్

## Important Questions



1 భారత పాలనా పరిణామ క్రమం
2 స్వాతంత్ర్యానంతరం భారత పాలనలో మార్పులు, కొనసాగింపులు
3 రాష్ట్రపతి అధికారాలు, విధులు
4 ప్రధానమంత్రి అధికారాలు, విధులు
5 కేంద్ర సచివాలయాల నిర్మాణం, విధులు
6 కేంద్ర - రాష్ట్ర పాలనా సంబంధాలు
7 అఖిల భారత సర్వీసులు
8 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
9 ఎన్నికల సంఘం
10 కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (CAG)
11 నీతి ఆయోగ్
12 కార్పొరేషన్ తరహా ప్రభుత్వరంగ సంస్థలు
13 పెట్టుబడుల ఉపసంహరణ

Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.

## 1 భారతదేశ పాలన పరిణామక్రమం



Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.

### మౌర్యుల పాలన.

మౌర్య చంద్రగుప్తుడు క్రీ.పూ 321 వ సంవత్సరములో కౌటిల్యుని సహాయముతో సువిశాలమైన మౌర్య సామ్రాజ్యమును స్థాపించెను. భారతదేశములో సమర్థవంతమైన పరిపాలనను ప్రవేశపెట్టినవారు మౌర్యులు

మౌర్యుల పరిపాలనా విధానములో రాజు కేంద్రబిందువు - రాజుకు సలహాలు ఇవ్వడానికి 'మంత్రిపరిషత్' అను పేరిట 18 మంది మంత్రులు ఉండేవారు. కౌటిల్యుని ప్రకారం రాజ్యమునకు ఏడు అంగాలు ప్రధానమైనవి 1 స్వామి 2 అమాత్యుడు 3 జనపదం 4 దుర్గం 5 కోశం 6 దండం 7 మిత్రుడు. మౌర్యుల కాలములో

**Semester- V**

17

## స్థానిక ప్రభుత్వముల ప్రాధాన్యత

**స్థానిక ప్రభుత్వం నిర్వచనం**

1 స్థానిక ప్రభుత్వం అనగా స్థానిక ప్రజలు ఎన్నుకోగా, వారికి బాధ్యత వహించి, వారి ముఖ్యమైన అవసరములను తీరుస్తూ, ఆ వ్యయం కోసం ప్రజలపై పన్నులు సుంకములు విధించే హక్కు కలిగి, శాసన పరిధిలో స్వయంపాలనాధికారం ఉన్న ప్రభుత్వ సంస్థ.

2 స్థానిక ప్రభుత్వములు అనగా వాస్తవముగా సామాజిక ప్రయోజనం కోసం వివిధ సేవలను సమకూర్చే పద్ధతి (Local government is essentially a method of getting various services for the benefit of the community) - జాక్సన్.

Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.

**స్థానిక ప్రభుత్వముల లక్షణాలు:**

1 స్థానిక ప్రభుత్వములు సార్వభౌమాధికారం లేని ఉత్పన్నమైన సంస్థలు.
2 ఇవి నిర్దిష్ట ప్రాంతములో తమ కార్యకలాపములను నిర్వహిస్తాయి.
2 కేవలం స్థానిక ప్రజలకు మాత్రమే ఉపయోగపడతాయి. స్థానిక అవసరాలను తీర్చే పనులను చేస్తాయి.
4 స్థానిక ప్రభుత్వములపై పైస్థాయి ప్రభుత్వముల నిర్దిష్ట నియంత్రణ ఉంటుంది.
5 తమ కార్యకలాపాలను నిర్వహించుకొనడానికి అవసరమైన పన్నులను విధించుకుంటాయి.
6 వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తాయి. దీనికోసం ప్రజలు ఎన్నుకున్న, ప్రజలకు బాధ్యత వహించే కౌన్సిల్ (council) లేదా బోర్డు ఉంటుంది.

**స్థానిక ప్రభుత్వముల ప్రాధాన్యత:**

1 పైస్థాయిలో ఉన్న ప్రభుత్వ వ్యవస్థ ప్రజాస్వామ్యం అయినప్పటికీ కింది స్థాయిలో ప్రజాప్రాతినిధ్యం ఉన్న స్థానిక ప్రభుత్వములు లేనప్పుడు ప్రజాస్వామ్యం కట్టడముగా చాలాకాలం మనజాలదు. ప్రభుత్వ వ్యవహారాలలో ప్రజలు ప్రత్యక్షముగా పాల్గొను అవకాశం ఉండవలెను. దీనినే లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ "ప్రజలు పాల్గొను భాగస్వామ్యం" అని అనెను.

2 స్థానిక సంస్థల విషయములో ఎన్నికలలో పాల్గొనడమే గాకుండా, చాలా మంది పౌరులకు తమను ఎన్నుకున్నవారికి నాయకత్వం వహించు అవకాశం ఉండును.

3 ఇతరులతో కలిసిమెలిసి పనిచేయడం, ప్రజాహితం కోసం పనిచేయడం, సమాజ శ్రేయస్సు కోసం కొంత త్యాగం చేయడం, దేశభక్తి వంటి లక్షణములను స్థానిక ప్రభుత్వములు వృద్ధి చేయును.

4 స్థానిక వ్యవహారములలో ప్రత్యక్ష ప్రమేయం ఉన్నప్పుడు ఏది సాధ్యమో, ఏది ఆచరణాత్మకమో, ఏది అవసరమో ప్రజలు నేర్చుకోగలుగుదురు. అధికారమును చెలాయించుటను అనుభవం ద్వారా నేర్చుకుందురు. ఇతరులను సంప్రదించడం, ఇచ్చిపుచ్చుకొను ధోరణిని అలవాటు చేసుకుందురు.

5 సంక్షేమ రాజ్యములో ప్రజా అవసరములు అన్నింటిని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వములు తీర్చలేవు. స్థానిక సమస్యల పట్ల వారికి అవగాహన ఉండదు. దానివలన నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. స్థానిక ప్రభుత్వములు చేయు పనులలో ఏవైనా అవకతవకలు ఉన్నట్లయితే బాధపడవలసినది స్థానికులే. అందువలన ఈ విషయములో వారు జాగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. పైగా తాము కట్టు పన్నులు, సుంకములు తిరిగి తమకే వివిధ రకముల సేవల ద్వారా వస్తాయన్న ఆలోచనతో స్థానిక ప్రజలు పన్నులు కట్టుటకు వెనుకాడరు.

18

6 లార్డ్ జేమ్స్ బ్రైస్ స్థానిక ప్రభుత్వముల ప్రాముఖ్యతను ఎంతో చక్కగా వర్ణించెను. "స్థానిక స్వపరిపాలనను ఆచరణలో పెట్టడం ప్రజాస్వామ్యమునకు ప్రబోధనాలయం మరియు దాని విజయమునకు నిశ్చయసాధన" (The best school of democracy and the best guarantee for its success is in the Practice of local self government)

7 డి. టాక్‌విల్ అను ఫ్రెంచి మేధావి స్థానిక ప్రభుత్వముల గురించి ఇట్లా చెప్పెను. "శాసనవిజ్ఞానమునకు ప్రాథమిక పాఠశాలలు ఎటువంటివో స్వేచ్ఛకు టౌన్‌మీటింగులు (స్థానిక కౌన్సిళ్ల సమావేశాలు) అటువంటివి. అవి స్వేచ్ఛను ప్రజలకు అందుబాటులోకి తెచ్చును. స్వేచ్ఛను ఏ విధముగా అనుభవించవలెనో, ఉపయోగించవలెనో ప్రజలకు బోధిస్తాయి. స్వాతంత్ర్య దేశముల శక్తి స్థానిక సంస్థల ద్వారా వచ్చినదే. ఒక దేశము స్వేచ్ఛాయుత ప్రభుత్వ వ్యవస్థను ఏర్పాటుచేయవచ్చు. కాని స్థానిక సంస్థలు లేనిదే స్వేచ్ఛ అంతరార్థం తెలియదు"

Shaik Peer Saheb

**ఉపోద్ఘాతం:** ఉత్పత్తికి ఉపయోగపడునవి వనరులు ఈ వనరులను ప్రధానముగా మూడు రకములుగా విభజించవచ్చు. 1 భౌతిక వనరులు 2. ఆర్థిక వనరులు 3 మానవ వనరులు వీటిలో మానవ వనరులు అతి ముఖ్యమైనవి


**మానవ వనరుల నిర్వహణ - నిర్వచనం:**

1 వ్యక్తిగత లక్ష్యములు, సంస్థ లక్ష్యములు రెండింటినీ సాధించుటకు చేపట్టు చర్యలు, పద్ధతులు, విధులే మానవ వనరుల నిర్వహణ" — కారెన్, హాల్‌మిన్స్.

భారతదేశములో మానవ వనరుల నిర్వహణ 1970 వ సంవత్సరములో ఆవిర్భవించినది. ఇంగ్లాండులో 1980 వ సంవత్సరములో ఆవిర్భవించినది. ఒక్కో గ్రంథంలో వేరువేరుగా పిలుచు ఈ శాస్త్రమును నేడు పారిశ్రామిక రంగములో మానవ వనరుల నిర్వహణగా పిలుస్తున్నారు.

**మానవ వనరుల నిర్వహణ - పరిధి:**

మానవ వనరుల నిర్వహణ పరిధి చాలా విశాలమైనది. ఉద్యోగములో ప్రవేశించి, వదిలి వెళ్ళే వరకు, వెళ్ళిన తరువాత కూడా అతని ఉద్యోగ కాలములో ఏర్పడిన అన్ని రకముల ముఖ్య కార్యక్రమములన్నీ మానవ వనరుల పరిధిలోకి వస్తాయి.





Shaik Peer Saheb
Asst Professor
GOVT. DEGREE COLLEGE
Ramannapeta,
Yadadri Bhongiri(Dt)-508113.


మానవ వనరుల నిర్వహణ - పరిధి

**మానవ వనరుల నిర్వహణ - ప్రాముఖ్యత.**

1. మానవ వనరుల వలన సంస్థలో ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుతుంది.
2. ఉత్పత్తికి ఉపయోగపడు మూలధనం, ముడి పదార్థాలు, యంత్రములు మొదలగు ఉత్పత్తి కారకములు అభిలషణీయముగా ఉపయోగించుటకు మానవ వనరుల సామర్థ్యం అవసరం.
3. మానవ వనరుల నిర్వహణ ద్వారా మానవ వనరుల శక్తిసామర్థ్యములను పూర్తిగా ఉపయోగించవచ్చు. పెంచవచ్చు కూడా.

ఆకర్షించవచ్చు. అంతేగాక వారు ఇతర సంస్థలకు వెళ్ళిపోకుండా నిలుపుకోవచ్చు

5. సంస్థలో ఉన్న ఉద్యోగములకు ఉత్తమ వ్యక్తులను ఎంపిక చేసి వారిని తగిన స్థానములలో నియమించుటకు మానవ వనరుల నిర్వహణ తోడ్పడుతుంది
6. సంస్థలో పనిచేయుచున్న శ్రామికులకు, ఇతర సిబ్బందికి శిక్షణ వసతులను కల్పించి వారి ప్రావీణ్యములను, శక్తిసామర్థ్యములను అభివృద్ధి చేయవచ్చు
7. మానవ వనరుల నిర్వహణ ద్వారా సిబ్బంది పనిని మదింపు చేయవచ్చు. ప్రమాణములను నిర్ణయించవచ్చు.
8. సరియైన మానవ వనరుల నిర్వహణ సంస్థలో ఉన్న సిబ్బంది ప్రతిభావంతంగా పని చేయుటకు ప్రోత్సాహకములను కల్పిస్తుంది.
9. [illegible] పారిశ్రామిక శాంతికి మానవ వనరుల

## 4.PG ENTRANCE MATERIAL OF PUBLIC ADMINISTRAION :

The head of the department prepared PG ENTRANCE material of public administration and the scanned material is shared to the students through watsapp and g mail. Also the hard copy is placed in the department for the sake of students . More than 15 rural back ground students got ranks in different Universities since 2011 by using this material.

